## :: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 19.03.2021 ::

**01.** పల్లవి : కులుకక నడవరో కొమ్మలాలా ।
జలజల రాలీని జాజులు మాయమ్మకు ॥ ॥ కులుకక ॥

**02.** చరణం : ఒయ్యనే మేను గదలీ నొవ్వుగా నడవరో ।
గయ్యాళి శ్రీపాదతాకు కాంతలాలా ।
పయ్యెద చెరగు జారీ భారపు గుబ్బలమీద ।
అయ్యో చెమరించీ మాయమ్మకు నెన్నుదురు ॥ ॥ కులుకక ॥

**03.** చరణం : చల్లెడి గందవొడి మైజారీ నిలువరో ।
పల్లకి వట్టిన ముద్దు పణతులాలా ।
మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర ।
గల్లనుచు కంకణాలు కదలీ మాయమ్మకు ॥ ॥ కులుకక ॥

**04.** చరణం : జమళి ముత్యాలతోడి చమ్మాళిగ లిడరో ।
రమణికి మణుల ఆరతు లెత్తరో ।
అమరించి కౌగిట అలమేలు మంగ నిదె ।
సమకూడె వేంకటేశ్వరుడు మాయమ్మకు ॥ ॥ కులుకక ॥

\- - -